క్లుప్తంగా

ఎమ్మెల్యేకు ఆహ్వానం



ఐనవోలు: మండల కేంద్రంలోని మల్లికార్జున స్వామి ఆలయంలో ఈనెల 12, 13 వ తేదీల్లో నిర్వహించనున్న ద్వాదశ నదీతీర్థ సంగ్రహణ సహిత జలాభిషేకానికి హాజరు కావాలని స్థానిక ఎమ్మెల్యే అరూరి రమేష్‌ను ఆలయ ఈఓ అద్దంకి నాగేశ్వర్‌రావు ఆహ్వానించారు. ఈ మేరకు ఆదివారం హనుమకొండలోని క్యాంపు కార్యాలయంలో ఆదివారం మర్యాద పూర్వకంగా కలిసి ఎమ్మెల్యేను శాలువాతో సత్కరించి అభిషేకానికి సంబంధించిన ఆహ్వాన పత్రికను అందించారు. ఈ సందర్భంగా ఈఓ మాట్లాడుతూ దేశంలోని 12 ప్రముఖ పుష్కర నదుల నుంచి, 3 సముద్రాల నుంచి జలాన్ని సేకరించామన్నారు. ఈ జలంతో వేదోక్తంగా స్వామి వారికి అభిషేకం చేయనున్నట్లు ఆయన వివరించారు.

స్నేహితుడికి చేయూత



నడికూడ: మండల కేంద్రానికి చెందిన బూరం సుదర్శన్ తన కుమారుడు బూరం రజినీత్ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు. విషయం తెలుసుకున్న సుదర్శన్ చిన్ననాటి స్నేహితులు ఆదివారం పరామర్శించారు. కుటుంబ సభ్యులకు మనోధైర్యం కల్పించి కొంత ఆర్థిక సాయం అందించారు. వేమన, మహ్మద్ ఇక్రముద్దీన్, బూరం ప్రభాకర్, రావుల కిషన్, మీనయ్య, తిరుపతి, బ్రహ్మం, ఐలయ్య, రాజీరు, నరేందర్, నరసింహాచారి, సతీష్, శోభన్, కృష్ణ, శ్రీనివాస్, మోహన్‌రావు, శ్రీను, సత్యనారాయణ, రవీందర్ రావు, కుమార్, శ్రీనివాస్‌రావు, బతుకమ్మ, కౌసల్య, శ్రీలత, జ్యోతి, సునీత ఉన్నారు.



పరకాల: మండలంలోని అలియాబాద్ గ్రామానికి చెందిన దేవోజు బ్రహ్మయ్య, సుగుణ, వాడుకారి లక్ష్మీబాయి వయోభారంతో ఆర్థిక ఇబ్బందులతో బాధపడుతుండగా సర్పంచ్ శాతరాశి రమాదేవి అండగా నిలిచారు. ఆ వృద్ధులకు రూ. 10 వేలు చొప్పున ఆర్థిక సాయం అందించారు. బీఆర్ఎస్ మండల యూత్ అధ్యక్షుడు శాతరాశి సనత్‌కుమార్, జంగిలి శ్రీరాములు పాల్గొన్నారు.

ఎమ్మెల్సీ పరామర్శ



ఐనవోలు: మండలంలోని గర్మిళ్లపల్లి గ్రామానికి చెందిన బాలబోయిన అశోక్, గండి నారాయణ, సూత్రపు శ్రీహరి ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా ఎమ్మెల్సీ కడియం శ్రీహరి ఆదివారం బాధిత కుటుంబాలను పరామర్శించారు. మృతుల చిత్రపటాలకు పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆర్థిక సాయం అందించారు. సర్పంచ్ గండి మల్లికాంబ, ఉపసర్పంచ్ ఊట్ల ప్రతాప్‌రెడ్డి, లెక్కల వెంకట్‌రెడ్డి, గబ్బెట ప్రేమదాస్, మల్లేష్, శ్రీనివాస్‌రెడ్డి, రంజాన్ ఉన్నారు.

నేడు దర్గా ఉర్సు



పరకాల: పట్టణంలోని హజ్రత్ సయ్యద్ బిస్మిల్లాషాఖాద్రి దర్గా సందల్ ఉర్సు సోమవారం సాయంత్రం 6 గంటలకు నిర్వహించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. దర్గా పీఠాధిపతి మహ్మద్ షఫీ అహ్మద్‌షా ఖాద్రి, ఉప పీఠాధిపతులు ఇమ్రాన్ రజా ఖాద్రి, సోహైల్ రజా ఖాద్రి, అహ్మద్ రజా ఖాద్రి వారి ఇంట్లో ప్రత్యేక ప్రార్థనలు చేసిన అనంతరం సందల్ ఉత్సవాలు ప్రారంభం కానున్నట్లు తెలిపారు.

అసెంబ్లీ టికెట్ కోసం రమణారెడ్డి దరఖాస్తు



దామెర: మండలంలోని ఊరగొండకు చెందిన బీజేపీ సీనియర్ నాయకుడు వీసం రమణారెడ్డి పరకాల నియోజకవర్గ అసెంబ్లీ బరిలో నిలువనున్నట్లు తెలిపారు. ఈ మేరకు బీజేపీ నుంచి టికెట్ ఇవ్వాలని కోరుతూ ఆపార్టీ ప్రధాన కార్యాలయంలో అభ్యర్థిత్వం కోసం దరఖాస్తు చేసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. వచ్చే ఎన్నికల్లో నియోజకవర్గంలో జెండా ఎగరడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. బీఆర్ఎస్ పార్టీపై ప్రజలకు విశ్వాసం లేదని అన్నారు. స్థానికంగా బీజేపీ పుంజుకుందని, కార్యకర్తలు మరింత కష్టపడాలని కోరారు. అధిష్టానం ఆదేశాల మేరకు నడుచుకుంటానని వెల్లడించారు.

పోరాటయోధురాలు చాకలి ఐలమ్మ

- విగ్రహాలు, చిత్రపటాలకు ఘన నివాళి

ఎల్కతుర్తి: వీరవనిత చాకలి అయిలమ్మ 38వ వర్ధంతిని రజక సంఘం నాయకులు ఆదివారం ఘనంగా నిర్వహించారు. మండలంలోని కేశవాపూర్, ఎల్కతుర్తి గ్రామాల్లో గల బస్టాండ్ సమీపంలో నిర్వహించారు. చాకలి అయిలమ్మ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ రజాకారులకు వ్యతిరేకంగా పోరాడిన పోరాటయోధురాలు అయిలమ్మ అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ మేకల స్వప్న, సర్పంచ్ కృష్ణవేణి మహేందర్, నాయకులు మేకల బాబురావు, పిడిశెట్టి రాజు, తక్కళ్లపెల్లి రాజ్‌కుమార్, ఎల్కతుర్తి సర్పంచ్ నిరంజన్ రెడ్డి, ఎంపీటీసీ కడారి రాజు, బోనగిరి కుమారస్వామి, నర్సింహులు, వెంకటరమణ, రవి, జంపయ్య, లక్ష్మణ్, వెంకటేష్, సమ్మయ్య, మొగిలి, నాగరాజ్, శ్రీనివాస్, రమేష్, అయిలయ్య పాల్గొన్నారు.

పరకాలలో..

పరకాల: పట్టణంలోని అమరధామంలో రజక సంఘం ఆధ్వర్యంలో చాకలి ఐలమ్మ వర్ధంతి నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు డాక్టర్ శ్రీను, కౌన్సిలర్లు, రజక సంఘం నాయకులు పాల్గొన్నారు.

ఐనవోలులో..

ఐనవోలు: రజాకారులపై పోరాటం చేసిన యోధురాలు చాకలి ఐలమ్మ అని డాక్టర్ కంటె సాయన్న అన్నారు. మండల కేంద్రంలోని నంది సెంటర్ వద్ద తెలంగాణ రజక రిజర్వేషన్ సమితి మండల అధ్యక్షుడు హనుమయ్య ఆధ్వర్యంలో ఆదివారం ఐలమ్మ 38వ వర్ధంతిని నిర్వహించారు. గ్రామ సర్పంచ్ జన్ను కుమారస్వామి, నేషనల్ దోబీ రిజర్వేషన్ సంఘ జాతీయ ఉపాధ్యక్షుడు ఉల్లెంగుల యాదగిరిలు హాజరై ఐలమ్మ చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. తెలంగాణ సాయుధ పోరాటంలో చురుకైన పాత్ర పోషించి, పోరాటానికి ప్రతీకగా ఐలమ్మ నిలిచారన్నారు. రజకులను ఎస్సీ క్యాటగిరిలో చేర్చాలనే డిమాండ్‌తో మూకుమ్మడిగా పోరాటం చేసి సాధించుకునే దిశగా రజకులు అడుగులు వేయాలని పిలుపునిచ్చారు. శాలివాహన సంఘం రాష్ట్ర అధ్యక్షుడు అమరవాది సారంగపాణి, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ గువ్వల అనిల్‌రాజ్, మండల ఉపాధ్యక్షుడు గువ్వల శేఖర్, మండల కార్యదర్శి లొంక సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.



పరకాల: చాకలి ఐలమ్మ చిత్ర పటానికి నివాళులర్పిస్తున్న నాయకులు



కమలాపూర్: నివాళులర్పిస్తున్న నాయకులు



నడికూడలో..

కమలాపూర్‌లో..

కమలాపూర్: మండల కేంద్రంతో పాటు మర్రిపల్లి గూడెం, ఉప్పల్ గ్రామాల్లో చాకలి ఐలమ్మ 38వ వర్ధంతిని రజక సంఘం ఆధ్వర్యంలో ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఐలమ్మ విగ్రహానికి, చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. భూమి కోసం, భుక్తి కోసం, వెట్టి చాకిరి విముక్తి కోసం పోరాడి తెలంగాణ ప్రజల తెగువను, పోరాట స్ఫూర్తిని ప్రపంచానికి చాటి చెప్పిన నిప్పుకనిక చాకలి ఐలమ్మ అని కొనియాడారు. బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకుడు నాయినేని తిరుపతిరావు మాట్లాడుతూ త్వరలో ఉప్పల్‌లో చాకలి ఐలమ్మ విగ్రహాన్ని ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు. రజక సంఘం గౌరవ అధ్యక్షుడు కొలిపాక శంకర్, ముప్పు కొంరెల్లి, మండల అధ్యక్షుడు మిరుపూరి విజయ్, ప్రధాన కార్యదర్శి ఆవునూరి చంద్రమౌళి, గ్రామ అధ్యక్షుడు రావుల సమ్మయ్య, మండల యూత్ అధ్యక్షుడు కొలిపాక సురేష్, ఎంపీటీసీల ఫోరం అధ్యక్షుడు సంపత్‌రావు, ఉపసర్పంచ్ రాజు, బీఆర్ఎస్ పార్టీ గ్రామ అధ్యక్షుడు కదురు తిరుపతి, జక్కుల రాజు, గౌడ, యాదవ సంఘం అధ్యక్షులు పులి నాగరాజు, కొండం శ్రీను, నాయకులు పారండ్ల రమేష్, తోట స్వామి, జక్కుల సదయ్య, బండారి తిరుపతి, ఉప్పుల స్వామి, కుమార్, పలు పార్టీల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

నడికూడలో..

నడికూడ: చాకలి ఐలమ్మ వర్ధంతిని మండల కేంద్రంలో రజక సంఘం ఆధ్వర్యంలో ఆదివారం నిర్వహించారు. ఐలమ్మ చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. రాష్ట్ర రజక సంఘాల సమితి కో కన్వీనర్, వరంగల్ ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు, ప్రధాన కార్యదర్శి చంద్రమౌళి, సర్పంచ్ పాల్గొన్నారు. రవీందర్, లింగమూర్తి, మల్లికార్జున్, శివ, కిషన్, రజక సంఘం నాయకులు పాల్గొన్నారు.



ఐనవోలు : నివాళులర్పిస్తున్న నాయకులు



శాయంపేటలో..

శాయంపేట : తెలంగాణ వీరనారి చాకలి ఐలమ్మ ఆశయసాధనకు ఉద్యమించాలని ఎంపీపీ మెతుకు తిరుపతిరెడ్డి పిలుపునిచ్చారు. మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయం ఆంరణంలోని చాకలి ఐలమ్మ విగ్రహానికి రజక సంఘం మండల కమిటీ ఆధ్వర్యంలో ఆమె వర్ధంతిని ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఐలమ్మ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. రజక సంఘం మండల అధ్యక్షుడు జాలిగపు అశోక్, జిల్లా నాయకుడు మొగిలి, సర్పంచ్ కందగట్ల రవి, ఉపసర్పంచ్ దైనంపల్లి సుమన్, పరకాల ఏఎంసీ వైస్ చైర్మన్ మారెపల్లి నందం, నాయకులు శివ, గణేష్, రాజు, ప్రశాంత్, రవి, సాంబయ్య, భానుచందర్, అఖిల్, అరవింద్ పాల్గొన్నారు. అదే విధంగా స్థానిక బీజేపీ నాయకులు ఐలమ్మ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఓబీసీ జిల్లా కార్యదర్శి ఉప్పు రాజు, సుమన్, నవీన్, రాకేష్‌రెడ్డి పాల్గొన్నారు. దళిత సంఘం ఆధ్వర్యంలో నాయకులు ఐలయ్య, దామెర రాజేందర్, మగ్గం సుమన్, మారెపల్లి సుధాకర్, మేరగుర్తి కర్ణాకర్‌లతో పాటు పలువురు ఐలమ్మ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు.

కాంగ్రెస్ మండల అధ్యక్షుడిగా చరణ్‌పటేల్



కమలాపూర్: కాంగ్రెస్‌పార్టీ మండల అధ్యక్షుడిగా మండలంలోని మాదన్నపేట సర్పంచ్ గుండపు చరణ్‌పటేల్ రెండోసారి నియమితులయ్యారు. ఈ మేరకు టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ బి.మహేష్‌కుమార్‌గౌడ్ ఆదివారం ఉత్తర్వులు జారీ చేశారు. గత రెండేళ్లుగా కాంగ్రెస్ అధ్యక్షుడిగా కొనసాగుతున్న చరణ్‌పటేల్ పదవీ కాలం పూర్తి అయినప్పటికీ పార్టీ బలోపేతం కోసం ఆయన సేవలను గుర్తించి మరోసారి అవకాశం ఇస్తున్నట్లు ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. తన నియామకానికి సహకరించిన మాజీ ఎంపీ పొన్నం ప్రభాకర్‌గౌడ్, హుజూరాబాద్ అసెంబ్లీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ బల్మూరి వెంకట్, హనుమకొండ, కరీంనగర్ జిల్లాల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నాయిని రాజేందర్‌రెడ్డి, కవ్వంపల్లి సత్యనారాయణ, టీపీసీసీ కో–ఆర్డినేటర్ తొటం రవీందర్, హుజూరాబాద్ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు దేశిని ఐలయ్యగౌడ్‌కు చరణ్ కృతజ్ఞతలు తెలిపారు. ఎన్ఎస్‌యూఐ హుజూరాబాద్ నియోజకవర్గ అధ్యక్షుడు బోయిని హనుమాన్‌ప్రసాద్, నాయకులు రిక్కల నారాయణరెడ్డి, కంబంపాటి ప్రసాద్, విష్ణుదాసు వంశీధర్‌రావు, వాసాల శ్రీనివాస్, కొండ తిరుపతి, కొండ రమేష్, పోతిరెడ్డి ఓదెలు, కొండపాక మనీష్, సముద్రాల కృష్ణ చరణ్‌పటేల్ నియామకంపై హర్షం వ్యక్తం చేశారు.

కొనసాగుతున్న నిరాహార దీక్షలు

కేయూ క్యాంపస్: రాష్ట్రంలోని 12 యూనివర్సిటీల్లోని కాంట్రాక్టు లెక్చరర్లను రెగ్యులరైజ్ చేయాలని డిమాండ్ చేస్తూ కాకతీయ యూనివర్సిటీలో కాంట్రాక్టు లెక్చరర్లు చేపట్టిన రిలే నిరాహార దీక్షలు ఆదివారం ఏడవ రోజుకు చేరుకున్నాయి. దీక్షలకు డాక్టర్ శ్రీధర్‌కుమార్ లోథ్, డాక్టర్ దామెర భిక్షపతి, డాక్టర్ బ్రహ్మయ్య, తదితరులు కూర్చున్నారు. కాంట్రాక్టు లెక్చరర్ల సంఘం ప్రధాన కార్యదర్శి ఆర్ డీ.ప్రసాద్, డాక్టర్ తిరుణహరిశేషు, చీకటి శ్రీనివాస్, రాజ్‌కుమార్, సుచిరితపాల్, మధుకర్ రావు, రాజేష్‌రెడ్డి, అమరేందర్, సాయితరుణ్, మంజుల, నాగయ్య, వెంకటేష్ సంఘీభావం తెలిపారు.

మండలంగా ప్రకటించకుంటే మరోఉద్యమం

కమలాపూర్: మండలంలోని ఉప్పల్‌ను నూతన మండలంగా ప్రకటించని పక్షంలో ఉద్యమం చేపడతామని ఉప్పల్ గ్రామస్తులు హెచ్చరించారు. స్థానిక ప్రజాప్రతినిధులు, గ్రామస్తులతో కలిసి గ్రామస్తుడు నాయినేని తిరుపతిరావు ఆదివారం విలేకరులతో మాట్లాడారు. 1985 సంవత్సరంలోనే ఉప్పల్ మండలంగా ఏర్పాటు కావాల్సి ఉన్నప్పటికీ సాధ్యం కాలేదని, నూతన జిల్లాల ఏర్పాటు సమయంలో కొన్ని కొత్త మండలాలు ఏర్పాటు చేశారని, అప్పుడైనా ఉప్పల్‌ను మండలంగా ఏర్పాటు చేస్తారని ఆశిస్తే చేయలేదన్నారు. ఉప్పల్, ఉప్పులపల్లి, భీంపల్లి, కన్నూరు. కొత్తపల్లి, గుండేడు, దేశరాజుపల్లి, కానిపర్తి, శంభునిపల్లి, గుంటూరుపల్లి, ధర్మరాజుపల్లి గ్రామాలను కలుపుకొని ఉప్పల్‌ను మండలంగా ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ఇందుకు అవసరమైన అన్ని అర్హతలు, వసతులు, వనరులు ఉప్పల్‌లో ఉన్నాయన్నారు. ఉప్పల్ గ్రామ పంచాయతీ ఏకగ్రీవ తీర్మానం చేసిందని, త్వరలోనే మిగతా గ్రామ పంచాయతీల నుంచి తీర్మానాలు తీసుకుని ఈ నెల 12 వ తేదీ తర్వాత జిల్లా కలెక్టర్, మంత్రి దయాకర్‌రావు, చీఫ్ సెక్రటరీని కలిసి వినతిపత్రం అందించనున్నట్లు తెలిపారు. ఇటీవల ప్రభుత్వ విప్, ఎమ్మెల్సీ పాడి కౌశిక్‌రెడ్డి కమలాపూర్ మండలంలోని ఒక గ్రామాన్ని మండలంగా చేస్తానని చెప్పుకొస్తున్నారని, ముందుగా ఉప్పల్‌ను మండలంగా ఏర్పాటు చేయాలని కోరారు. లేని పక్షంలో కౌశిక్‌రెడ్డి విషయంలో కూడా తాము పునారాలోచించాల్సి వస్తుందని అన్నారు. ఈ సమావేశంలో సర్పంచ్ ఎర్రబెల్లి దేవేందర్‌రావు, ఎంపీటీసీల ఫోరం మండల అధ్యక్షుడు ఎర్రబెల్లి సంపత్‌రావు, ఎంపీటీసీ తూర్పాటి అరుణక్రాంతి, కో ఆప్షన్ సభ్యుడు ఖాజా హసనొద్దీన్, మాజీ జెడ్పీటీసీ నవీన్ కుమార్, మాజీ సర్పంచ్ వాణిరావు, వివిధ పార్టీల నాయకులు, గ్రామస్తులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న నాయినేని తిరుపతిరావు

దళితబంధు అమలులో విఫలం

ఆత్మకూరు: అర్హులందరికీ దళితబంధు అమలు చేయడంలో బీఆర్ఎస్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకుడు, మండల యూత్ ప్రధాన కార్యదర్శి తనుగుల సందీప్ అన్నారు. ఆదివారం మండల కేంద్రంలో ఆదివారం విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడారు. బీఆర్ఎస్ ప్రభుత్వంలో నిరుపేదలకు అన్యాయం జరుగుతుందన్నారు. రాష్ట్రంలో ప్రతి దళిత కుటుంబానికి దళితబంధు పథకం వర్తింపజేసిన తర్వాతనే బీఆర్ఎస్ పార్టీ ఎన్నికల్లో పోటీ చేయాలని డిమాండ్ చేశారు. రానున్న ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే అంబేడ్కర్ అభయ హస్తంలో భాగంగా ఎస్సీ, ఎస్టీ కుటుంబాలకు రూ. 12 లక్షల ఆర్థిక సాయం చేస్తుందని అన్నారు.

సింహగర్జనకు తరలిన నాయకులు



ఐనవోలు: హైదరాబాద్ సరూర్‌నగర్ గ్రౌండ్‌లో ఆదివారం నిర్వహించతలపెట్టిన బీసీల సింహగర్జన మహాసభకు మండలం నుంచి బీసీ సంక్షేమ సంఘం నాయకులు తరలివెళ్లారు. ఈ సందర్భంగా ఆ సంఘం మండల అధ్యక్షుడు అమరవాది రవి మాట్లాడుతూ రాష్ట్రంలోని అన్ని రాజకీయ పార్టీలు బీసీలను అణిచివేస్తున్నాయని అన్నారు. బీసీలు ఐక్యంగా ఉంటూ హక్కులను సాధించుకోవాల్సిన అవసరం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు నకరకంటి రవీందర్, బుర్ర సుధాకర్, మెరుగు ప్రణయ్, ఉప్పుంతుల రవీందర్, బుర్ర సుధాకర్, రఘు, రవి, మహేందర్ పాల్గొన్నారు.

రక్తదాన శిబిరం

నయీంనగర్: క్రెడాయ్ వరంగల్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో రెడ్‌క్రాస్ సహకారంతో కేయూ క్రాస్‌రోడ్డులోని కందకట్ల కాంప్లెక్స్‌లో ఆదివారం రక్తదాన శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా సుమారు 150 మంది రక్తదానం చేశారు. అనంతరం అధ్యక్షుడు ఎర్రబెల్లి తిరుపతిరెడ్డి మాట్లాడుతూ తలసేమియా రోగుల అవసరార్థం రక్తదాన శిబిరం ఏర్పాటు చేసినట్లు చెప్పారు. కార్యక్రమంలో సభ్యులు సంజన మనోహర్, అమర్, కృష్ణారెడ్డి, అమరేందర్‌రెడ్డి, వద్దిరాజు గణేష్, పుల్లూరి వేణుగోపాల్, పొట్లపల్లి శ్రీనివాస్‌రావు పాల్గొని దాతలను అభినందించి సర్టిఫికెట్లు అందించారు.

కాషాయ జెండా ఎగరడం ఖాయం

కాశిబుగ్గ: వరంగల్ తూర్పు నియోజకవర్గంలో భారతీయ జనతా పార్టీ కాషాయ జెండా ఎగరడం ఖాయమని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు ఎర్రబెల్లి ప్రదీప్‌రావు అన్నారు. 35వ డివిజన్ ఏసిరెడ్డినగర్‌లో బీఆర్ఎస్ నాయకుడు వైట్ల గణేష్ ఆధ్వర్యంలో శివనగర్, ఏసీరెడ్డినగర్‌కు చెందిన పలువురు నాయకులు, కార్యకర్తలు బీజేపీలో చేరారు.

బీఆర్ఎస్ హయాంలో అభివృద్ధి శూన్యం

దామెర: బీఆర్ఎస్ పార్టీ హయాంలో పరకాల నియోకవర్గంలో అభివృద్ధి శూన్యంగా మారిందని బీఎస్పీ జిల్లా అధ్యక్షుడు శనిగరం రాజు అన్నారు. మండలంలోని ల్యాదెళ్లలో ఆదివారం బీఎస్పీ జెండాను ఆవిష్కరించి మాట్లాడారు. 95 శాతం బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీలు ఉన్నారని, కానీ 5 శాతం ఉన్న అగ్రకూలాలకు చెందిన వారు ఎమ్మెల్యేగా గెలుస్తున్నారని విమర్శించారు. ఇప్పటికైనా అగ్రకులాల వారిని గద్దెదించి బహుజనులు రాజ్యాధికారం చేపట్టాలని పిలుపునిచ్చారు. పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్ సారథ్యంలో యువతకు రాజకీయంలో ప్రాధాన్యం కల్పించనున్నట్లు తెలిపారు. అంతకుముందు మండలంలోని కోగిల్వాయి గ్రామం నుంచి వెంకటాపూర్, సింగరాజుపల్లి మీదుగా ల్యాదెళ్ల వరకు భారీ బైక్‌ర్యాలీ నిర్వహించారు. మండల అధ్యక్షుడు ముత్యాల నరేందర్, జిల్లా కోశాధికారి పుసుపునాటి నితీష్, కార్యవర్గ సభ్యులు శరత్‌చంద్ర, బొజ్జ మహేందర్, కుమ్మరి ప్రదీప్, అమ్మ సాంబయ్య, పసుల వినయ్‌కుమార్, సాయిరాం, కర్ర రమేష్, శ్రీకాంత్, కుమార్, మహేందర్, ల్యాదెళ్ల గ్రామ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



జెండా ఆవిష్కరిస్తున్న జిల్లా అధ్యక్షుడు రాజు

గ్రామసభ ద్వారానే ఎంపిక చేపట్టాలి



మాట్లాడుతున్న పురెళ్ళ రమేష్

నడికూడ: ప్రభుత్వ పథకాల అమలు విషయంతో గ్రామ సభలు నిర్వహించి లబ్ధిదారులను ఎంపిక చేయాలని ధర్మసమాజ్ పార్టీ నియోజకవర్గ అభ్యర్థి పురెళ్ళ రమేష్ డిమాండ్ చేశారు. మండలంలోని కౌకొండ గ్రామంలో ఆదివారం ధర్మసమాజ్ పార్టీ, కాంగ్రెస్, బీజేపీ, బీఎస్పీ పార్టీల ఆధ్వర్యంలో గ్రామ సమస్యలపై సమావేశం ఏర్పాటు చేశారు. పలు అంశాలపై చర్చించిన అనంతరం రమేష్ మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు కేవలం బీఆర్ఎస్ పార్టీ అనుచరులకే చెందుతున్నాయని ఆరోపించారు. ప్రతీ గ్రామంలో గ్రామ సభ నిర్వహించి అర్హులను గుర్తించి వారికే సంక్షేమ పథకాలు అమలు చేయాలని కోరారు. గ్రామ శివారులో ఉన్న గుట్టల్లో బీఆర్ఎస్ నాయకులు, పాలకులు లబ్ధిదారులను ఎంపిక చేసినట్లు ఆరోపించారు. ఇప్పటికైనా ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి చొరవ తీసుకుని పార్టీలకు, కుల, మతాలకు అతీతంగా నిజమైన లబ్ధిదారులకు న్యాయం చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు మేకల చిరంజీవి, పేర్వాల భాస్కర్‌రావు, బీజేపీ నాయకులు మేకల నరేష్, బీఎస్పీ నాయకులు మేకల విష్ణు, డీఎస్పీ నాయకులు రాజు, వివిధ పార్టీల నాయకులు యుగేందర్, రాకేష్, రాజేష్, గ్రామస్తులు పాల్గొన్నారు.

పేదల సంక్షేమానికి ప్రభుత్వం పెద్దపీట

ఆత్మకూరు: పేదల సంక్షేమానికి ప్రభుత్వం కృషి చేస్తుందని వైస్ ఎంపీపీ రేవూరి సుధాకర్‌రెడ్డి అన్నారు. మండల కేంద్రంలోని పలు కుటుంబాలకు గృహలక్ష్మి పథకంలో భాగంగా మంజూరైన ఇళ్ల నిర్మాణానికి ముగ్గుపోసి భూమి పూజ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గృహలక్ష్మి పథకంలో లబ్ధిదారుల ఎంపిక పారదర్శకంగా జరుగుతుందన్నారు. అర్హులైన ప్రతీఒక్క నిరుపేద కుటుంబానికి న్యాయం చేస్తామని అన్నారు. ఇళ్లు లేని వారందరికీ గృహలక్ష్మి పథకంలో భాగంగా ఇళ్లు మంజూరు చేస్తామని అన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వం పేదల సంక్షేమం కోసం అహర్నిషలు కృషి చేస్తుందని అన్నారు. ప్రతిపక్ష నాయకల మాయమాటలు నమ్మొద్దని, బీఆర్ఎస్‌కు, స్థానిక ఎమ్మెల్యేకు వస్తున్న ప్రజాదరణ చూసి కొందరు ఓర్వలేకపోతున్నారని విమర్శించారు రానున్న ఎన్నికల్లో పరకాల ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డిని మళ్లీ గెలిపించుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ వంగాల స్వాతి భగవాన్‌రెడ్డి, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు లేతాకుల సంజీవరెడ్డి, కోఆప్షన్ సభ్యుడు అంకూస్, గ్రామపార్టీ అధ్యక్షుడు పాపని రవీందర్ పాల్గొన్నారు.



భూమి పూజ చేస్తున్న వైస్ ఎంపీపీ, నాయకులు

ఘనంగా పూర్వ విద్యార్థుల సమ్మేళనం



శాయంపేట : సమ్మేళనంలో పాల్గొన్న ఉపాధ్యాయులు, పూర్వ విద్యార్థులు



ఐనవోలు : సమ్మేళనంలో పాల్గొన్న ఉపాధ్యాయులు, పూర్వ విద్యార్థులు

శాయంపేట : మండల కేంద్రంలోని నవోదయ ఉన్నత పాఠశాలలో 2006–07 సంవత్సరంలో పదోతరగతి చదువుకున్న పూర్వ విద్యార్థులు ఆదివారం పాఠశాలలో ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. తమకు విద్య బోధన చేసిన దివంగత పాఠశాల కరస్పాండెంట్ మామిడి శరత్‌బాబు, ఉపాధ్యాయులు ఆరుట్ల శ్రీకాంతాచార్యులుతో పాటు తోటి మిత్రులు తట్ల మహేందర్, దుంపల లక్ష్మికు రెండు నిమిషాలు మౌనం పాటించి శ్రద్ధాంజలి ఘటించారు. అనంతరం పూర్వ విద్యార్థులు తమ చిన్ననాటి జ్ఞాపకాలను నెమరువేసుకున్నారు. అనంతరం ఆట, పాటలతో ఉత్సాహంగా గడిపారు. పాఠశాల డైరెక్టర్ మామిడి అనురాధతో పాటు తమకు విద్యాబుద్ధులు నేర్పిన ఉపాధ్యాయులు ఎండి ఉస్మాన్, గాజుల కృష్ణంరాజు, కొమ్మాలు, వెంకట్‌రెడ్డి, రాజేందర్, రాజు, వెంకట్ రెడ్డి, రాజేందర్, మొగిలి, రమేష్‌లతో పాటు తదితరులను శాలువాతో సన్మానించి జ్ఞాపికలను అందించారు.

ఐనవోలు: మండలంలోని నందనం ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఆదివారం 1994–95 సంవత్సరంలో పదోతరగతి చదువుకున్న పూర్వ విద్యార్థుల ఆదివారం ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. 29 ఏళ్ల తర్వాత బాల్య మిత్రులు ఒకేచోటుకు చేరుకొని ఆత్మీయంగా పలకరించుకున్నారు. పాఠశాలలో వారు గడిపిన అనుబంధాన్ని, తీపి జ్ఞాపకాలను నెమరువేసుకున్నారు. ఈ సందర్భంగా అప్పటి ఉపాధ్యాయులు వీరస్వామి, కుమారస్వామి, శ్రీదేవి, ఓం ప్రకాశ్, బస్వలింగప్పలను సన్మానించి జ్ఞాపికను అందించారు.

ఘనంగా పోచమ్మ బోనాల పండుగ



ఐనవోలు : బోనం ఎత్తిన ఎమ్మెల్యే అరూరి రమేష్



దామెర: బోనంతో బయలు దేరిన జెడ్పీటీసీ

ఐనవోలు: మండలంలోని నర్సింహులగూడెంలో జరుగుతున్న బొడ్రాయి ప్రతిష్టాపన, పోచమ్మ బోనాల పండుగకు ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే అరూరి రమేష్ హాజరయ్యారు. ఈ మేరకు బోనం ఎత్తుకుని మండల ప్రజా ప్రతినిధులు, స్థానిక నాయకులతో కలిసి ఆలయం వద్దకు చేరుకొని బోనం సమర్పించి అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. ఎంపీపీ మార్నేని మధుమతి, వైస్ ఎంపీపీ తంపుల మోహన్, రైతుబంధు సమితి మండల అధ్యక్షుడు మునిగాల సంపత్‌కుమార్, బీఆర్ఎస్ మండల కార్యదర్శి రాజశేఖర్, జైపాల్ పాల్గొన్నారు.

దామెర: మండల వ్యాప్తంగా పోచమ్మ బోనాల పండుగ ఆదివారం ఘనంగా జరిగింది. మండల కేంద్రంలో జెడ్పీటీసీ గరిగె కల్పన కృష్ణమూర్తి బోనంతో ఆలయానికి చేరుకొని మొక్కులు చెల్లించారు. మండలంలోని ల్యాదెళ్లలో ఎంపీపీ కాగితాల శంకర్ బోనమెత్తి అమ్మవారికి మొక్కులు చెల్లించారు. డప్పుచప్పుళ్లు, శివసత్తుల పూనకాలు, నృత్యాలు గ్రామాల్లో నూతన ఉత్సాహం కనబర్చింది. భక్తులు ఆలయాల చుట్టూ ప్రదక్షిణ చేసిన అనంతరం సంప్రదాయకంగా పసుపు కుంకుమ, టెంకాయలు, నూతన వస్త్రాలు అమ్మవారికి సమర్పించి, గొర్రె, కోళ్లను నైవేద్యంగా సమర్పించి మొక్కులు చెల్లించారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

యుగ పురుషుడు గద్దర్

ఖిలా వరంగల్: తెలంగాణ తొలిదశ, మలిదశ ఉద్యమాలను నడిపిన విప్లవ వాది, యుగ పురుషుడు గద్దర్ అని సీపీఐ జిల్లా కార్యదర్శి మేకల రవి, జిల్లా సహాయ కార్యదర్శి షేక్ బాషుమియా అన్నారు. వరంగల్ తూర్పుకోట హనుమాన్ జంక్షన్‌లో ఏఐటీయూసీ, తెలంగాణ ప్రజా నాట్యమండలి సంయుక్త ఆధ్వర్యంలో ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు గన్నారపు రమేష్, ప్రజానాట్య మండలి జిల్లా అధ్యక్షుడు దామెర కృష్ణ అధ్యక్షతన ప్రజా యుద్ధనౌక గద్దర్ సంస్మరణ సభ ఆదివారం రాత్రి జరిగింది. ముఖ్యఅతిథిగా వారు హాజరై గద్దర్ చిత్రపటానికి పూలమాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించారు. అనంతరం సభ స్థలం వద్ద ఏర్పాటు చేసిన తాత్కాలిక అమర వీరుల స్థూపానికి నివాళులర్పించారు. ప్రజా నాట్యమండలి కళాకారులు ప్రదర్శించిన ఆటపాటలు ఆకట్టుకున్నాయి.